# లెండిలో కృత్రిమ మేధ వాడకంపై కార్యశాల

విశాలాంధ్ర-డెంకాడ: లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ & సిస్టమ్స్ ఇంజనీరింగ్ (సి ఎస్ ఎస్ ఈ) విభాగం ఆధ్వర్యంలో హాండ్స్-ఆన్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కృత్రిమ మేధతో కూడిన వినూత్న అవకాశాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పలు సంస్థలు పాల్గొని ప్రముఖ ఏఐ టూల్స్ ప్రాముఖ్యత వాటి సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాలను వివరించారు.



మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె సువర్ణ శ్రీ, కే.స్. మృదుల, వి మౌనిక, బి. ప్రణతి ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. కృత్రిమ మేధ రూపంలో ఎలా పరిశ్రమలు మారుతున్నాయో, యువతకు ఎలా కొత్త అవకాశాలు సిద్ధిస్తున్నాయో స్పష్టంగా వివరించారు. సంస్థ ప్రిన్సిపాల్ డా వి. వి. రామారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏఐ టూల్స్‌ను ప్రత్యక్షంగా తెలుసుకునే వేదిక నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ ఆర్.రాజేందర్, వైస్ ప్రిన్సిపల్స్ డా హరిబాబు తమ్మినేని, డా వాకా అంజిరెడ్డి, అధ్యాపకులు స్వరూప్, రెహ్మాన్, నీరజ, రమాదేవి, సౌజన్య, వైజాగ్ ఇన్ఫోసిస్ హెడ్ నర్రా సురేష్, సంస్థ సెక్రటరీ కరెస్పాండంట్ కె శివరామ కృష్ణ, ప్రిన్సిపాల్ డా వి.వి.రామారెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ డీన్ ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

అందజేస్తామన్నారు.

# కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలి

**డెంకాడ:** ఇంజినీరింగ్ విద్యార్థులంతా తమలోని సృజనాత్మకత కనబరిచి, నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని విశాఖ ఇన్ఫోసిస్ హెడ్ నర్రా సురేష్ ఆకాంక్షించారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల పరిచయ కార్యక్రమం శనివారం జరిగింది. ఇంజినీరింగ్ విద్యనభ్యసిస్తున్న వారంతా మొదటి ఏడాది నుంచే బాగా చదువుకుంటే నైపుణ్యాలు అలవడి, మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

31/08/2025 | Mana Vizianagaram | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# 'కృత్రిమ మేథ' దే భవిష్యత్తు

- లెండి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి
- కృత్రిమ మేథపై ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్



డెంకాడ, ఆగస్టు30(ఆంధ్రప్రభ): కృత్రిమ మే(ఏఐ)తో భవిష్యత్తులో పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని లెండి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రామారెడ్డి అన్నారు. మండలంలోని జొన్నాడ వద్దనున్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేథ వినియోగంపై సీఎస్ఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో చాట్ జిపిటి, క్లౌడ్ ఏఐ వంటి ప్రముఖ ఏఐ టూల్స్ ప్రాముఖ్యత, వాటి సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాలను వివరిస్తూ కళాశాల లో విద్యనభ్యసిస్తున్న మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె సువర్ణ శ్రీ, కే.ఎస్ మృదుల, వి మౌనిక, బి ప్రణతి ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులను ఇంజనీరింగ్ విద్యాభ్యాసానికి తయారు చేసే దిశగా నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ డెవలప్మెంట్ సెంటర్ హెడ్ నర్రా సురేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రామారెడ్డి మాట్లాడుతూ వర్క్షాప్ విద్యార్థులుకు ఏఐ టూల్స్ను ప్రత్యక్షంగా తెలుసుకునే వేదిక నిలుస్తుందన్నారు. విద్యార్థులు అవకాశాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని, ప్రాక్టికల్ గా నేర్చుకోవాలని సూచించారు. హెచ్ఓడి డాక్టర్ ఆర్ రాజేందర్ మాట్లాడుతూ త్వరగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో కృత్రిమ మేథ అనేది పరిశ్రమలలో అపరిమిత మార్పును తెచ్చిపెడుతోందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, డాక్టర్ వాకా అంజిరెడ్డి, అధ్యాపకులు స్వరూప్, రెహ్మాన్, నీరజ, రమాదేవి, సౌజన్య పాల్గొన్నారు.